## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు

నందలూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త:



విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఉంటుందని అందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని ఎస్సై మల్లికార్జున రెడ్డి, మండల ప్రభుత్వ వైద్యాధికారి శరత్ కమల్ పేర్కొన్నారు. ఆడపూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 ను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో తల్లితండ్రులను గేటు దగ్గర నుంచి మేళతాళాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హైమావతి, పాఠశాల చైర్మన్ మురళి, పశు వైద్యాధికారి మాధవి లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తాసిల్దార్ అమరేశ్వరి, ఎంఈఓ అనంతకృష్ణ హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ నిర్వహించారు.

## ఆటో డ్రైవర్‌పై హత్యాయత్నం

మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్ పై ప్రత్యర్థి కత్తితో గొంతు కోసి హత్యా యత్నానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ సంఘటన గురువారం రాత్రి మదనపల్లె పట్టణంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పుంగనూరు రోడ్డు, కనుమలో గంగమ్మగుడి సమీపంలో నివాసముంటున్న శేఖర్ బాబు కుమారుడు రెడ్డి శేఖర్ సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో చెంబకూరు రోడ్డు, రాగిమాను వద్ద ఉన్న నాన్నమ్మ లక్ష్మిదేవి వద్దకు వెళ్ళాడు. స్థానికంగా ఉంటున్న తరుణ్ అనే వ్యక్తి రెడ్డిశేఖర్ తో అమర్యాదగా వ్యవహరించాను. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఆగ్రహించిన తరుణ్ తన వద్ద ఉన్న బ్లేడ్ తో రెడ్డిశేఖర్ గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇరుగుపొరుగు వారు రావడంతో పరారయ్యాడు. స్థానికులు వెంటనే బాధితున్ని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఇది గంజాయి బ్యాచ్ నిర్వాహకమే అంటూ స్థానికులు మండి పడుతున్నారు. ఈ మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిహారీ వాజపేయి విగ్రహానికి భూమి పూజ

కడప కార్పొరేషన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా శుక్రవారం కడప ఎర్రముక్కపల్లిలో విగ్రహ ఏర్పాటు కోసం బిజెపి నాయకులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి కాలంలో కూడా దేశం పురోగతి చెందిందన్నారు. అభివృద్ధి బాటలో నడిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బీరం సుబ్బారెడ్డి, బాలకృష్ణ యాదవ్, శారదమ్మ, చాగలమర్రి ఓబులేసు, సురేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, డా. శివ నాయక్, ప్రవీణ్, రామ్మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కలికిరిలో ముమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు

కలికిరి, డిసెంబరు 5, ప్రభాతవార్త:



కలికిరి మేజర్ పంచాయతీలో శుక్రవారం కలికిరి పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డివారి యోగేష్‌రెడ్డి పంచాయతీ ఈవో అశోక్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టారు. కలికిరి-మదనపల్లె రోడ్డు మార్గంలో ఇటీవల డ్రైనేజీకి సంబంధించి పైపులు పగిలి మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో ఆ సమస్యను స్థానికులు ఈవో అశోక్ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఈవో తన సిబ్బందితో శుక్రవారం డ్రైనేజీ పైపులకు మరమ్మతులు చేయించి మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపట్టారు. మదనపల్లె రోడ్డు మార్గంలో కొత్త ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసి విద్యుత్తు సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానికులు అభివృద్ధి కమిటీ చైర్మన్, ఈవోకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా పేరెంట్స్-టీచర్స్ 3.0 కార్యక్రమం

కలికిరి, డిసెంబరు 5, ప్రభాతవార్త:



కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాప్రగతి, వ్యక్తిత్వ వికాసం పాఠశాల సమగ్రాభివృద్ధి వంటి అంశాలపై తల్లిదండ్రులు, గురువుల మధ్య అవగాహన బలోపేతం చేసేందుకు మంత్రి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అదే విధంగా మర్రికుంటపల్లె పంచాయతీ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశానికి స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలికిరి బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి కలికిరి పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ యోగేష్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రమేష్‌శెట్టి హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, తెదేపా నాయకులు హాజరయ్యారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో విజయవంతమైంది. మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు రాష్ట్ర జంగం సంక్షేమ సంఘం మరియు అభివృద్ధి కమిటీ చైర్మన్ వాసనూరి చంద్రశేఖర్‌ను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు నాగార్జున, సురేష్, సీఆర్పీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహల్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

కలికిరి, డిసెంబరు 5, ప్రభాతవార్త:

మహల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహల్ పంచాయతీ మాజీ సర్పంచ్ తెదేపా సీనియర్ నాయకులు మహ్మద్ అలీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహల్‌లోని తెలుగు, ఉర్దూ పాఠశాలల్లో, జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులు ఎంత చదువు చెప్పినప్పటికీ తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా అధిక రేట్లతో రైతులు ఇబ్బంది

కలసపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త:



మండలంలోని తెల్లపాడు కొండపేట దూలం వారి పల్లె సచివాలయానికి శుక్రవారం కొద్దిగా యూరియా రావడంతో ఆ గ్రామాలలోని ప్రజలు ఒక్కసారిగా సచివాలయం దగ్గరికి వెళ్లారు. అక్కడ కొద్ది మందికే రావడంతో వెనుతిరిగి వెళ్లారు. కలసపాడు దుకాణాలలో ఉన్న యూరియాను అధిక రేట్లకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని దుకాణదారులకు ఎక్కువ రేట్లు అమ్మకుండా చెప్పాలని ఆ గ్రామాలలోని ప్రజలు తెలిపారు.

## విద్యాప్రమాణాలు పెంపునకు సహకరించాలి

కురబలకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



విద్యాప్రమాణాల పెంపుకు తల్లిదండ్రులు సహకరించాలని తహశీల్దార్ ధనంజనేయులు, ఎంఈఓ ద్వారకనాథ్, ఎంపిడిఓ గంగయ్యలు కోరారు. శుక్రవారం మండలంలోని అంగళ్ళు, కురబలకోట, కేజిబివి ఉన్నత పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రోగస్, పాఠశాలలకు సరఫరా చేసిన లైబ్రరీ బుక్స్, ఆట వస్తువులు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్‌ను ప్రదర్శించారు. 10వ తరగతి విద్యార్థులకు 100రోజుల యాక్షన్‌ప్లాన్ 1, నుంచి 5వ తరగతి విద్యార్థుకు 100రోజుల ఎఫ్ఎల్ఎం యాక్షన్‌ప్లాన్‌ను అన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈసమావేశాల్లో స్కూల్ కమిటీ చైర్మెన్ కె.మహమ్మద్‌రఫి అంగళ్ల సర్పంచ్ విశ్వనాథ్‌రెడ్డి, జడ్పిటిసి జ్యోతమ్మ, కురబలకోట హెచ్ఎం శ్రీదేవి, ఎంఈఓ 2 శ్రీనివాసులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్వరలో నూతన దోబీఘాట్ నిర్మాణం

పీలేరు , డిసెంబర్ 5 ప్రభాతవార్త:

తిరుపతి రోడ్డు మార్గంలో త్వరలో నూతన దోబీఘాట్ నిర్మిస్తున్న సాయిబాబా రజక సంఘం అధ్యక్షులు వెంకటరమణ అన్నారు. శుక్రవారం సాయిబాబా రజక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దోబీఘాట్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.28 లక్షలు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. రజకులకు సౌకర్యంగా దోబీఘాట్ నిర్మిస్తామని తెలిపారు. సంఘం కార్యదర్శి వెంకటరమణ, సభ్యులు సిద్ధయ్య, అనిల్, నాగార్జున, ఉషారాణి, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

## భుజంగేశ్వర దేవాలయంలో హుండీ లెక్కింపు

రైల్వేకోడూరు డిసెంబర్ 5 (ప్రభాతావర్త ):

పట్టణంలోని శ్రీ భుజంగేశ్వర దేవాలయంలో శుక్రవారం ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని చైర్మన్ ఉంగరాల బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించామని లెక్కింపు కార్యక్రమం సాయంకాలం 6:00 దాకా అవుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అధికారులు పూజారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో డిఎస్పి మృతి

కలసపాడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని అక్కివారిపల్లెకు చెందిన కందుల వెంకట్ రెడ్డి(60) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు మృతుడి కుటుంబీకుల వివరాల మేరకు అక్కివారిపల్లెకు చెందిన కందుల పుల్లారెడ్డి పెద్ద కుమారుడు వెంకటరెడ్డి మొదట సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైంది. అనంతరం ఏపీఎస్పీలో ఆర్ఎస్ఐగా ఎంపికయ్యాడు. అనంతరం. సివిల్ ఎస్సైగా ఎంపికై సీఐగా డి.ఎస్.పి గా పదోన్నతులు పొందుతూ వచ్చాడు. ప్రస్తుతం భాకరాపేట సమీపంలోని ఏపీ ఎస్పి 11 బెటాలియన్ లో అసిస్టెంట్ కమాండెంట్ గా పని చేస్తున్నాడు. మృతుడికి భార్య సుజాత తో పాటు కూతురు కొడుకు కలరు. 5 నెలల క్రితం కూతురు డాక్టర్ భవ్య సాయికి వివాహమైంది.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తా

సిద్ధవటం డిసెంబర్ 5 ప్రభాతవార్త



చేనేత కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు మండలంలోని మాధవరం, గ్రామంలోని పార్వతిపురం, వెంకటేశ్వరపురం తదితర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేనేత మగ్గాలలో వర్షపు నీరు నిలువన్న ప్రదేశాలలో ఆయన శుక్రవారం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాలకు చేనేతలమగ్గాల గుంతల్లోవర్షపు నీరు ఊట భారీగా చేరుకోవడంతో దాదాపు 600 కుటుంబాలకు పైగా చేనేత కార్మికులు జీవనోపాధి కో ల్పోయారని చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లి వారికి తగిన ఆర్థిక సహాయం మంజూరు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ, ప్రసాద్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు వాణిజ్య రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, రామచంద్రయ్య, అసెంబ్లీ నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు చెంచయ్యనాయుడు, పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షులు జింక శివ, ఉప్పరపల్లి టిడిప సీనియర్ నేత పుత్తబాబు ఉప్పల రామకృష్ణ, పార్లమెంటు తెలుగుయువత అధికార ప్రతినిధి రాంప్రసాద్ రాజారామ్, తదితర చేనేత కార్మికులు టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలి

పీలేరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసేవారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ యుగంధర్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక ఆర్టీసీ బస్టాండులో ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు, ప్రయాణీకులు రద్దీగా ఉన్న సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు తమ విలువైన బంగారు, వెండి ఆభరణాలు, సెల్ఫోన్లు, డబ్బులు బ్యాగుల్లో ఉంచుకోరాదని సూచించారు. బస్సుల్లో, బస్టాండులో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్టేషన్ మేనేజర్ బాబునాయక్, ఏడీసీలు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

## దొంగతనాలను అరికట్టేందుకు అవగాహన

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టుటౌన్ పరిధిలోని కాలనీలలో దొంగతనాలను అరికట్టేందుకు టుటౌన్ సీఐ సదాశివయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. పోలీసు స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు ఉన్న పోస్టర్లను కాలనీల్లోని ఇళ్లకు అంటిస్తున్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్లేటప్పుడు సమీప పోలీసు స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంటిపై నిఘా ఉంటుందని బంగారు, వెండి తదితర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం వల్ల దొంగతనానికి ఆస్కారం ఉండదన్నారు. చోరీల నిరోధానికి వీలైన వారు ఇంటి వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సీఐ తెలిపారు. పోలీసులు ప్రజలకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 18వ మహాసభలు జయప్రదం చేయండి

బద్వేల్ అర్బన్, డిసెంబర్ 5, ప్రభాతవార్త



సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదంకై శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం నందు సిఐటియు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి. శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో సిఐటియు ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ, ప్రైవేటు, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల శ్రేయస్సుకై నిర్వహిస్తున్న సిఐటియు అఖిలభారత 18వ మ హాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు ఉక్కు నగరం విశాఖపట్నంలో జరుగుతున్నాయని మహాసభల సందర్భంగా జనవరి 4న జరిగే కార్మిక ప్రదర్శన బహిరంగ సభలో అన్ని రంగాల కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు పి. చాం ద్ బాషా, డి. హరి, కె.శివకుమార్, ఇ. రమణయ్య, జిల్లా కమిటీ సభ్యులు పి. శ్యామ్ ప్రవీణ్, ఇ. ఓబులేసు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు యన్. సత్యరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ కార్యదర్శి షేక్ ఆదిల్ భాష, ఐద్వా నాయకురాళ్లు మోక్షమ్మ, అనంతమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల లిస్టులో తప్పులు సరిచేయండి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నందు బూతు స్థాయి అధికారులు సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ 2002 మ్యాపింగ్ సంబంధించి శిక్షణ నిర్వహించడం మరియు ప్రోగ్రెస్‌లో తక్కువగా ఉన్న వారికి పురోగతి పెంచాల్సిందిగా తెలిపారు. 2002-2025 సంబంధించి సంవత్సరానికి ఓటర్ల లిస్టులో తప్పులు దొర్లి ఉంటే వాటిని సరిచేసి ఎస్ఆర్ఐ మ్యాపింగ్ చేయాలని బూతు లెవెల్ అధికారులకు ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏసీపీ, డిప్యూటీ తహసీల్దార్ అజయ్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ ఎలక్షన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల గౌరవం పెరగాలి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు ఎస్‌కేజీ ఓరియంటల్ స్కూలులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆతత్మీయ సమావేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, టీడీపీ లీగల్ అడ్వైజర్, అడ్వకేట్ ఆర్‌వీ శేషయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు గౌరవం పెరగాలని వారి కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు విధులకు డుమ్మా

### రోడ్లపై పేరుకుపోయిన చెత్త చెదారం

మదనపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలం లోని కురవంక గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులు విధులకు డుమ్మా కొట్టారు. వీరికి గత రెండు నెలలుగా జీతాలు లేనందున కార్మికులు విధులకు హాజరు కావడం లేదు. వీధిలలో ఎక్కడ చూసినా చెత్త చెదారం రోడ్లలలో పేరుకు పోయింది. ఈ పంచాయతీ నందు చెత్త సేకరణకు ఆటో, ట్రాక్టర్ రెండు ఉండేవి. యజమానులకు బాడుగ చెల్లించకుండా పోవడంతో పూర్తి గా చెత్త సేకరణ నిలిపేశారు. ఒకవైపు కార్మికులు, మరో వైపు ట్రాక్టర్, ఆటో సేవలు బంద్ కావడంతో వీధులలో చెత్తాచెదారం చేరిపోయింది. అంతే కాకుండా చెత్త, చెదారాన్ని కుక్కలు రోడ్డు పైకి తెచ్చి పడేస్తున్నాయి. ప్రజలు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్పందించాల్సిన ఎంపీడీఓ తాజ్ మస్రూర్, డియల్పిఓ నాగరాజు లీద్దరు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మరి ఉన్నతధికారులైన స్పదించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 5ప్రభాతవార్త:

ప్రైవేటు కళాశాలలు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ధీటుగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని రూపొందించారని పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచియనమల సుధాకర్ పేర్కొన్నారు. పోరుమామిళ్లలోని ఉర్దూ ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో జరిగే 3.0 మెగా పేరెంట్స్ డే ముఖ్య అతిథిగా యనమల సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి కళాశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాటలతో పాటు స్కిల్ డెవలప్మెంట్ పై దృష్టి సారిస్తే అన్ని రంగాలలో విజయం సాధించడం తోపాటు అత్యంత స్థాయికి చేరుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు, జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ వెంకటలక్ష్మి, జిల్లెల్ల రమణారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, షరీఫ్, సత్యం ప్రతాప్ (మార్కెట్ యార్డ్ డైరెక్టర్), నీటిపారుదల చైర్మన్ తోట వెంకటయ్య, రమణ మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

నిమ్మనపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త

నిమ్మనపల్లిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ వైభవంగా నిర్వహించబడినది. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గౌరవనీయులు రవి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ గౌరవనీయులు శ్రీకృష్ణప్ప, MEO పద్మావతి, పాఠశాల పూర్వ విద్యార్థులు గౌరవనీయులు రాజన్న, శ్రీపతి, పాఠశాల అబ్జర్వర్ మిథున్ చక్రవర్తి, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే

పెండ్లిమర్రి, డిసెంబరు 5, ప్రభాతవార్త:



మండలంలోని గంగనపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారి అవసరాలు, సమస్యలను తెలుసుకొని పాఠశాల సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొలతల ఆలయ చైర్మన్ రాజారెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, అన్నమయ్య, నాగ మల్లారెడ్డి, శంకర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, విష్ణు, ఆంజనేయులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువల పెంపుదలకు కృషి చేయాలి

వేంపల్లె:డిసెంబర్:05:(ప్రభాత వార్త)

విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలలో అమలు విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు శాతం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సమీక్షించారు. స్మార్ట్ ట్యాబ్ వినియోగం, డిజిటల్ లెర్నింగ్ విధానాల ద్వారా అధునాతన సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకీ అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విధ్యార్థులకు అణుగుణంగా వివిధ విద్యా ఫలాలను అందిస్తున్నారన్నారు. విధ్యార్థులు కూడా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి, మంచి విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి రూ. 50 వేలు నగదును బ్యాంక్ ఖాతాలో జమ చేసి, దీనిపై వచ్చే వడ్డీ డబ్బులతో ప్రతి ఏడాది పదోతరగతి ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేయాని హెచ్ఎం, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడీ శ్యాముల్, ఎంఇఓలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, డిప్యూటీ ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి, పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, పాఠశాల హెచ్ఎం నాగాంజనేయులు, మరియు చెరుకూరు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రూ. 42 కోట్ల రుణాల పంపిణీ

తంబళ్లపల్లె డిసెంబర్ 5 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలంలోని 594 మహిళా సంఘాలకు ఇండియన్ బ్యాంకు ద్వారా 2025-26 ఆర్థిక ఏడాదికి రూ 42 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఐకెపిలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా సంఘాల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 252 సంఘాలకు రూ 22 కోట్లు రుణం పంపిణీ చేశామని మరో 60 సంఘాలకు రూ 11 కోట్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఏపిఎం గంగాధర్ మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా 7 కోట్ల రుణాల పంపిణీకి గాను ఇప్పటికి రూ 4.72 కోట్లు పంపిణీ జరిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ అమరావతి, పాల డైరీ సి.సి సుజాత, సి.సి.లు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష, సంఘమిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన యువకుడి అరెస్టు

### - బంగారు చైను, స్కూటీ, మొబైల్‌ఫోన్ స్వాధీనం

కడప క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:

దొంగతనాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్న యువకుడిని శుక్రవారం చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. వారి వివరాల మేరకు కడప టౌన్ ఎంజేకుంటకు చెందిన ఉదయగిరి పెద్ద కులాయప్ప అలియాస్ లడ్డు గతంలో చిన్నచౌకు పీఎస్ పరిధిలో 3 దొంగతనాలు, ఒక గలాటా కేసులో నిందితుడు. అతని వద్ద నుంచి 4.5 గ్రాములు బంగారు చైను, నేరానికి ఉపయోగించిన స్కూటీ, ఒక ఐ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో దొంగతనం కేసును చేదించి ముద్దాయిలను అరెస్టు చేసిన చిన్నచౌకు (యూజీ) ఇన్‌స్పెక్టర్ ఓబులేసు, సబ్ ఇన్‌స్పెక్టర్లు రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్, చిన్నచౌకు హెడ్ కానిస్టేబుళ్లు వేణుగోపాల్, శివకుమార్, కానిస్టేబుళ్లు ఖాదర్ హుసేన్, ప్రదీప్‌కుమార్, ఓబులేసు, మాధవరెడ్డి, నాగరాజు, సుధాకర్ యాదవ్‌లను కడప సబ్ డివిజనల్ పోలీసు అధికారి వెంకటేశ్వర్లు ప్రశంసించి రివార్డుల కోసం సిఫార్సు చేయడం జరిగింది.

## బడిపిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు.

సంబేపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త



విద్యార్థుల తల్లిదండ్రులకు బడి పిలుపు వికసిత్ ఆంధ్రకు మలుపు అని మండల తెలుగుదేశం నాయకులు వంగిమళ్ళ శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ కిషోర్ నాయక్, సచివాలయం సెక్రటరీ సురేష్ బాబు, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవతానగర్‌లో కమ్యూనిటి భూమిని కాపాడండి

మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :



దేవతానగర్‌లో ఉన్న పంచాయితీ భూమిని కాపాడాలంటూ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి కమీషనర్‌కు బివైఎస్ అధ్యక్షులు పునిత్ విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవతానగర్‌లోని సర్వేనెంబర్ 89, 89, 91లో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలోనే ఈ స్థలానికి సంబంధించి ఆక్రమణదారులపై క్రిమినల్ కేసు నమోదు అయ్యిందని అధికారులు కీలకపత్రాలను సమర్పించడంలో విఫలం చెందడం పట్ల మళ్ళీ ఆ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి నియమ నిబంధనలకు విరుద్ధంగా సెక్రటరీలను డిపేటేషన్‌లపై బదిలీ చేశారన్నారు. కలెక్టర్ ఆదేశాలను కూడా ఎంపిడిఓ పట్టించుకోలేదన్నారు. కమీషనర్ స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలన్నారు.

## అనాధ మృతదేహానికి దహనక్రియలు

మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :

అనాధ మృతదేహానికి శుక్రవారం హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. మదనపల్లె బోధనా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందిన ఓ అనాధ వృద్ధ శవాన్ని హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు అబుబక్కర్ సిద్దిక్ ఆధ్వర్యంలో దహనసంస్కారాలు జరిగాయి. మృతదేహాన్ని మార్చురిలో ఉంచి కుటుంబ సంబంధీకులు ఎవరూ ముందుకు రాకపోవడంతో రెండవ పట్టణ పోలీసులు సమాచారం అందించగా హిందూ సాంప్రదాయ బద్దంగా హిందూ శ్మసాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కమ్మల ఆనంద్, ఫయాజ్, నవీన్, అంబులెన్స్ సూరిలు పాల్గొన్నారు.

## కురబలకోట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా రెడ్డిశేఖర్

కురబలకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :





కురబలకోట మండల ప్రింట్, ఎలాక్ట్రానిక్, డిజిటల్ పత్రికా ప్రతినిధుల సమావేశం శుక్రవారం అంగళ్లులో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు. నూతన ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా ఓట్టికొండ రెడ్డిశేఖర్, గౌరవ అధ్యక్షులుగా ఎస్.కోదండరామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా బి.రామ్మూర్తి, మీడియా కోఆర్డినేటర్‌గా సి.హమీదుల్లా, జనరల్ సెక్రటరీ బి.శ్రీనివాసులు, ట్రెజరర్‌గా టి.జబీబుల్లా, సెక్రటరీలుగా కెసి.రామచంద్ర, ఎస్.భానుప్రకాష్‌లు, కార్యవర్గ సభ్యులగా మరో ముగ్గురిని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రెడ్డిశేఖర్ మాట్లాడుతూ పత్రికా విలేకర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## బ్రైట్ మైండ్ పాఠశాలలో మెగా పేరెంట్స్..

బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 05 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బ్రైట్ మైండ్ పాఠశాల లో మెగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల సమావేశాని పాఠశాల యాజ మాన్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్రహ్మంగారిమఠం సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ వుండేలా చూడాలి, ముఖ్యముగా సెల్ ఫోన్ టీవీకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉంచాలని, పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తరువాత హోం వర్క్ చేయించి, వారు చదువుకొనేలా చూడాలని ఆ పని తల్లిదండ్రుల భధ్యతే అని అన్నారు. సచివాలయం ఉద్యోగులు పీరయ్యా, అశోక్ కుమార్ మరియు ప్రధానోపాధ్యాయుడు అది నారాయణ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ జి. శిల్పా , విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆ పాఠశాల టీచర్స్ తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే విద్యా వ్యవస్థకు మహర్దశ

పులివెందుల డిసెంబర్ 5 ప్రభాత వార్త :

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల వలన విద్యా వ్యవస్థకు మహర్దశ వచ్చిందని టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎమ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సమూల మార్పులు తీసుకువస్తున్నారు అని ప్రపంచ వ్యాప్తంగా పోటీ తట్టుకొనే విధంగా విద్యార్థులకు నైపుణ్యాలు అందించే ప్రణాళికలు అమలు చేయడం జరుగుతోందనీ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధన అందిస్తున్నారు. అం తకుము నుపు పాఠశాల ఉపాధ్యాయులు మద్దూరి వెంకట్రామిరెడ్డి సాద రంగా ఆహ్వానించారు. అనంతరం మధ్యాహ్నం సమావేశం కు వచ్చిన తల్లిదండ్రులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

WANTED
Un Skilled - SC (W) Qualification - X Class, Highly Skilled - BCA (W) - BE / BTech / DEE, Skilled - BCA - ITI in Electrical. M/s G.V. Ramana, Kadapa. Contact. No. 94901 83662, Sankarapuram, Kadapa.

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 5 ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో పెద్దపీట వేసిందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏపీ మోడల్ స్కూల్ ఎక్కువ ఉన్నాయని అందులో ప్రతి పాఠశాలలోనూ దాదాపు వెయ్యి మంది పైగా విద్యార్థులు ఉన్నారని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఏపీ మోడల్ స్కూల్ పనిచేస్తున్నాయన్నారు. లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ కాంపౌండ్ మినరల్ వాటర్ సిమెంట్ పనులు ఏర్పాటు చేస్తామన్నారు. అంతేగాకుండా ఇంటర్మీడియట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన 10 మంది విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తాన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమ దుస్తులు తల్లికి వందనం ఎన్నో పథకాల ప్రవేశపెట్టి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫినాయక్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ విశ్వనాథ ఎంపీడీవో రెడ్డయ్య ఎంఈఓ చక్రి నాయక్ పాఠశాల ప్రత్యేక అధికారి ఉషారాణి డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ప్రతాపరెడ్డి గంగయ్య విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన లక్ష్మీప్రసాద్

**చిన్నమండెం డిసెంబర్ 05 ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని చావడి కుంటలో కాపరమున్న టీడీపీ కార్యకర్తలు తమాభిమానులు దాల్చావలి, మరియు అరబ్ స్ట్రీట్‌లో ఉన్న ఆఫఖాన్ షార్ఫుద్దీన్‌లు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి రాయచోటి నియోజక వర్గం టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పరామర్శించారు. వారిని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వాళ్లకు సీఎం రిలీఫ్ ఫండ్స్ బిల్లు వచ్చేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్రంఖాన్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

**రామసముద్రం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని మట్లవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వై సాత్విక ఎలోక్యూషన్ కాంపిటీషన్, ఎనిమిది వ తరగతి చదువుతున్న సందారి జాహ్నవి ఈజీ రైటింగ్ కాంపిటీషన్‌లలో ఉత్తమ కనబరిచిన విద్యార్తులను ఎమ్మెల్యే షాజాహన్ బాషా గురువారం రాత్రి టిడిపి పార్టీ కార్యాలయంలో శాలువలు కప్పి పూలమాలలు వేసి ప్రశంసా పత్రాలు ఇచ్చి ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ బాగా చదివి పాఠశాలకు తల్లి దండ్రులకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఎంఈవో హేమలత, హెచ్ఎం వెంకటరమణ నాయుడు, టిడిపి నాయకులు స్కూల్ చైర్మన్ కృష్ణప్ప, గైడ్ టీచర్ ఎం వి రమణ, సోసియల్ టీచర్ రెడ్డి శేఖర్, సి ఆర్ పి దామోదర్ విద్యా ర్థుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

## రాజంపేటకు మద్దతుగా ముస్లింల ర్యాలీ

**రైల్వేకోడూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త**



పట్టణంలో శుక్రవారం ముస్లింలు రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ప్రధాన రహదారి నుండి కోడూరు తహసీల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి వల్ల అనేక ఇబ్బందులు ఉన్నాయని రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాయచోటి ప్రాంతం ఎడారి ప్రాంతమని దీనిని అధిష్టానం సీరియస్‌గా తీసుకొని రాజంపేటలో జిల్లా కేంద్రం చేయాలని తాసిల్దార్ అమర్నాథ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు ముస్లింలు కోడూరు మస్తాన్ పటాన్ మోల ముజీబ్ తో పాటు షఫీ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**రైల్వే కోడూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక హెచ్ఎంఎం హైస్కూల్ నందు శుక్రవారం పాఠశాల కరస్పండేట్ కేఎం దేవ సుందరం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎర్రగుండ్ల జయప్రకాష్ ఎంపీడీవో నాగిరెడ్డి ఎంఈఓ తో పాటు కూటమికి చెందిన హేమరాజ్ తాతం శెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ద్వారా పిల్లల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుకోచని పిల్లల గుణగణాలను కనుక్కునేందుకు ఈ సమావేశం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ప్రసాద్ ఉపాధ్యాయులు కృష్ణ చందు వర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సేవలో నిరంతరం కృషి

**వీరపునాయునిపల్లి, డిసెంబర్05, ప్రభాతవార్త :**



వీరపునాయునిపల్లెలోని శ్రీ సంగమేశ్వర ఉన్నత పాఠశాల నందు శుక్రవారం విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. శ్రీ సంగమేశ్వర విద్యా సంస్థల ప్రథమ కర్తవ్యం నిరంతరం విద్యా సేవ చేయడమేని కరెస్పాండ్ సుబ్బానాయుడు అన్నారు. మెగా పిటీఎం సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యా సౌకర్యాలు అందించడమే కాక నూతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్, IFP ప్యానెల్ ద్వారా విద్యా బోధన అందిస్తున్నారు. అంతేకంకుండా క్రీడలలో కూడా సుశిక్షితులైన వారిచే ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పాఠశాల హెడ్మాస్టర్ సుభాషిణి, RWS JE సుజాత పంచాయతీ కార్యదర్శి చరణ్ SC వార్డెన్ ప్రభు ఉపాధ్యాయులు B RAMESH, NAGANANI, BRAMHANDDA రెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం

**తొండూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త :**

మండలంలోని మల్లెల గ్రామంలో 06.12.2025వ తేదీ, శనివారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 14:00గంటల వరకు 11కెవి మల్లెల గ్రామంలో నాలుగు వరుసల రహదారి కారణంగా 33/11కేవి మల్లెల సబ్ స్టేషన్ నందు పరిధిలోని మల్లెల ఎందు విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాను. అలాగే విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా పొలాల్లో తెగి పడిన వైర్లను తాగరాదు పొలాల చుట్టూ వేసిన కంచకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వరాదు రైతులు పొలాల్లో ట్రాన్స్ఫారం వద్ద సొంతంగా ఫీజులు వేసుకోరాదు విద్యుత్కు దగ్గరగా ఉన్న చెట్లను మరియు గడ్డి తీసివేయాలి జంతువులకు కరెంటును పొలాల చుట్టూ వేయడం వలన దానివల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి కాబట్టి ప్రతి ఒక్కరూ కరెంటు పట్ల చానా జాగ్రత్తగా కలిగి ఉండాలి.

## పురిటి బిడ్డ ప్రాణాలు కాపాడిన డాక్టర్లు

**సుండుపల్లి, డిసెంబర్ 05,ప్రభాతవార్త :**



5 రోజుల పురిటి బిడ్డ ప్రాణాలు కాపాడిన సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా దిలీప్ గుప్తా డా ఫర్హానా, వైద్య సిబంది రత్నమ్మ, హరిత, జ్యోస్న. ఇన్ఫెక్షన్ ఎక్కువ అయిపోయి ప్రాణాపాయస్థితిలో ఉన్న 5 రోజుల బిడ్డకు ఎమర్జెన్సీ వైద్యం అందించి తిరుపతి పెద్దాసుపత్రికి పంపినట్లు డాక్టర్ దిలీప్ గుప్తా తెలిపారు. బిడ్డ తల్లిదండ్రులు మాట్లాడుతూ బిడ్డను 12 రోజులు ఐ సి యులో ఉంచి మెరుగైన వైద్యం అందించి బిడ్డను కాపాడుకున్నామని, తన బిడ్డప్రాణాలు కాపాడిన సుండుపల్లె ప్రభుత్వ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**పెనగలూరు డిసెంబర్ 5 ప్రభాత వార్త**



మండలంలోని స్థానిక మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ఎస్ఎంసి సభ్యులు ప్రజాప్రతినిధులు శాఖ అధికారులు పూర్వ విద్యార్థులకు స్వాగతం పలకడమైనది ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ సహజ బ్లెస్సి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులతో హెచ్పీసీ పై చర్చ జరగగా అసెస్మెంట్ బేస్ లైన్ స్థాయి తల్లిదండ్రులకు వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి ప్రిన్సిపాల్ వివరించగా రియాజ్ హుస్సేన్ ఫిజిక్స్ పిజిటి ఎస్ఎస్‌సి పరీక్షలకు సిద్ధంగా 100 రోజులు కార్యాచరణ ప్రణాళిక గురించి తెలియపరిచారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ నందు మా అసెంబ్లీకి ఎన్నికైన విద్యార్థిని ఎస్ నూర్ ఆయూషను ఎంపీడీవో, ఎంఈఓ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మీనాక్షి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు తదుపరి తల్లిదండ్రులకు బొక్క సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం ఏర్పాటు చేశారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0

**పెనగలూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు టీచర్స్ పేరెంట్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో మా కళాశాల నందు ఉత్తమ ఫలితాలు సాధించామని అలాగే ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం కృషి చేస్తామని తెలిపారు. కళాశాల విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు నాగేంద్ర కుమార్,రవి, రాణి, రాజారెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పిల్లలకు అందించే గొప్ప ఆస్తి చదువే

**పెద్దమండెం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని 60 పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అంబరాన్ని అంటే విధంగా కొనసాగిందని ఎంఈఓ మనోహర్ రామకృష్ణలు అన్నారు. మండలంలోని మోడల్ స్కూల్లో పేరెంట్స్ మీటింగ్లో ఎంపీపీ పూర్ణచంద్రిక ఎంపీడీవో శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు అందించే గొప్ప ఆస్తి చదివేనని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. పేరెంట్స్ మీటింగ్ 3.0 ఏర్పాటు చేయడం విద్యార్థుల విద్యా స్థితిని వారు తల్లి దండ్రులకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కస్తూర్బా పాఠశాలలో ఎంఈఓ 2 రామకృష్ణ తాసిల్దార్ తేజస్వి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**పెద్దమండెం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని వాపేపల్లి పంచాయతీ గుడిసివారి పల్లె ఎంపీపీ ఎస్ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అన్నదమ్ములైన జి మల్లికార్జునరెడ్డి వివేకానంద రెడ్డి సత్రమోళి రెడ్డిలు 15 వల రూపాయలను పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని ఎంఈఓ మనోహర్ కు అందించారు శుక్రవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో వారు పాల్గొన్నారు. విద్యార్థులు భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని వారు అన్నారు విద్యార్థులు చదువులో బాగా రణించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని పేర్కొన్నారు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించేది విద్యార్థుల యొక్క నడవడికలు చదువు సామర్థ్యాలు తెలియజేయడానికి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేను ఎమ్మెల్యే టికెట్ ఆడగడం లేదు...

### ఇన్‌ఛార్జ్ మాత్రమే ఆశిస్తున్నా....!!

### - టిడిపి యువనాయకులు కట్టా దొరస్వామి నాయుడు

**ములకలచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



టిడిపి కంచుకోట అయిన తంబళ్లపల్లె నియోజకవర్గంలో టిడిపికి పూర్వవైభవాన్ని తీసుకుని రావడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని, ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే టికెట్ ఆశించనని సీనియర్ టిడిపి నాయకులు కట్టా దొరస్వామినాయుడు పేర్కొన్నారు. పార్టీ అధినాయకత్వం ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గంలో నెలకొన్న వర్గ విభేదాలకు స్వస్తి పలికి అందరూ కలసికట్టుగా పనిచేయడానికి సమన్వయం చేసే బాధ్యత తీసుకుని ముందుండి నడిపిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సమన్వయం లేక గత ఎన్నికలలో ఓడిపోయిందన్నారు. అదిష్టనం ఒక్క అవకాశం ఇస్తే తంబళ్లపల్లె నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి సునాయాసంగా విజయం సాధించే దిశగా అడుగులు చేస్తామని ప్రకటించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**చాపాడు. డిసెంబర్ 5. ప్రభాతవార్త :**



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఓబులమ్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని విశ్వనాథపురంగ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా తడి పొడి చెత్తసేకరణపై అవగాహనతో పాటు, సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా డ్రైనేజీ, పారిశుద్ధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిల్డిఓ రామాంజనేయులు, ఇన్చార్జి ఎంపీడీవో రామానుజన్, డిప్యూటీ ఎంపీడీవో హరినాథ్, పంచాయతీ కార్యదర్శి సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య ఒక్కటే సామాజిక అసమానతలను రూపుమాపే సాధనం

**పీలేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన విద్యను బోధించడం, విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం, జీవిత నైపుణ్యాలు, ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని సమర్థవంతంగా జీవించడానికి అవసరమైన విద్య విజయాన్ని అందించడం వారి భవిష్యత్తును నిర్ణయించడంలో ఉపాధ్యాయులు, తల్లి తండ్రుల పాత్ర కీలకమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణం కోటపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలు, ఉపాధ్యాయుల బాధ్యత, ప్రభుత్వ సంకల్పంతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సమూల ప్రక్షాళన కోసం తాను చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ తల్లికి వందనం పేరుతో వారి తల్లుల ఖాతాల్లో 15 వేల రూపాయలు జమ చేయడం, విద్యార్థి మిత్ర లాంటి సంక్షేమ పథకాలతో పిల్లలు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి చూపుతున్నారన్నారు. విద్యార్థుల విద్యా పురోగతి, వారి క్రమశిక్షణ, విద్యారంగంలో పారదర్శకత, తల్లిదండ్రుల భాగ స్వామ్యాన్ని పెంపొందించడం కోసం, ప్రతి పాఠశాలలో నిర్దిష్ట పద్ధతిలో నిర్వహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టడం జరిగిందని, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుకొని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## జిల్లా పరిషత్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**ఒంటిమిట్ట డిసెంబర్ 05( ప్రభాత వార్త )**



మండలంలోని రాచపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జమాల్ రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు జమాల్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ, గౌరవ మర్యాదలు దైవభక్తి, దేశభక్తి, వినయ విధేయతలు నేర్పించడం క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించడం తల్లిదండ్రుల బాధ్యతనన్నారు. ఈనాటి బాలలే రేపటి పౌరులని ఉపాధ్యాయులు బోధించే విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. పూర్వ విద్యార్థి సాంబశివారెడ్డి 80 వేల రూపాయల నిధులతో రూము, కటాన్జనము నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజారెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు అశోక రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ సుగుణ, అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ వెంకట్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు , పూర్వపు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**చాపాడు. డిసెంబర్ 5. ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల ప్రత్యేక అధికారిని విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివితాము చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఎంఈఓ 1 రవిశంకర్, ఎంఈఓ 2వంశీకృష్ణ, ప్రత్యేక అధికారిని బీరం నాగలక్ష్మి, సిబ్బంది, తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## బడి భవిష్యత్తుకు బంగారు బాటలు

**ఎడ్యుకేషన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త :**



పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో నైతిక విలువలు పెంపొందించేలా వారి భవిష్యత్తుకు బాటలు వేసే బాధ్యత ఉపాధ్యాయులదే అని ఎమ్మెల్యే మాధవి అన్నారు విద్యార్థుల దశను, దిశను మార్చగలిగే సాధనం ఉపాధ్యాయులు మాత్రమే అని అభివర్ణిస్తూ.. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన వారి ఆశయానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. కడప నగరంలోని గాంధీనగర్ హై స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, హెడ్మాస్టర్, స్కూల్ చైర్మన్ అనురాధ, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ముఖ్య నాయకులు కడప నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉస్మాన్, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు లోమడ చంద్రమోహన్ రెడ్డి, పాలకొండరాయస్వామి టెంపుల్ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, 19వ డివిజన్ ఇంచార్జి జి. రాణి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయం నిర్మాణ మంజూరుకు దరఖాస్తు

**సుండుపల్లె, డిసెంబర్ 05,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పెద్దినేని కాల్వ గ్రామం తో టిమాలపల్లిలో శ్రీ సీతా రాముల ఆలయం నిర్మించుకొనుటకు అన్నమయ్య జిల్లా "టిటిడి శ్రీవాణి" భజన మండపం పథకం క్రింద ఆలయం మంజూరుకు దరఖాస్తు చేసుకొగా శ్రీపాల రెడ్డయ్య మరియు గ్రామస్తులతోపాటు జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్, కే.రవితేజ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సదరు స్థలాన్ని పరిశీలించి నిధుల మంజూరు కొరకు శ్రీయుత కమిషనర్ ,దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారికి ప్రతిపాదనలు పంపనున్నామని తెలియజేశారు.

## వాటర్‌గ్రిడ్‌తో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు

**తంబళ్లపల్లె డిసెంబర్ 5 ప్రభాతవార్త ః**



ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వాటర్ గ్రిడ్ ద్వారా భవిష్యత్తులో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు వేగవంతం చేస్తామని వాటర్ గ్రిడ్ డి.ఈ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ జి. వినోద్‌కుమార్‌తో కలిసి వాటర్ గ్రిడ్ పైపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2370 కోట్లతో తంబళ్లపల్లె, రాయచోటి, పీలేరు నియోజకవర్గాల్లో 18 మండలాలకు ప్రతి ఇంటికి వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ లో నీటి శుద్ధి ప్లాంటేషన్లు నిర్మించి అక్కడి నుండి స్వచ్ఛమైన తాగునీరు ప్రతి గ్రామం తద్వారా ప్రతి ఇంటికి నీటిని అందిస్తామన్నారు. ఈ వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం, పైపు లైన్లు పనులు మరో 20 రోజుల్లో ప్రారంభించి వేగవంతం చేస్తామన్నారు. భవిష్యత్తులోఈ మూడు నియోజకవర్గాల్లో తాగునీటి కష్టాలు తీరుతాయని తెలిపారు. ఆయన వెంట బోర్ మెకానిక్ మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హోంగార్డుల రైజింగ్ డే (వ్యవస్థాపక దినోత్సవం)

**కడప క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే హోంగార్డుల రైజింగ్ డే సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హోంగార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించడం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంబంధిత పోలీసు అధికారులు తెలిపారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

**తంబళ్లపల్లె డిసెంబర్ 5 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండల కేంద్రంలోని ఎరువుల దుకాణదారులు ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పీలేరు వ్యవసాయ శాఖ ఏడిఈ రమణరావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఏవో రమణకుమార్‌తో కలసి మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలో అమ్మకాలు, కొనకాల రిజిస్టర్లు, ప్రస్తుత నిల్వ,తూనికల మిషన్లు పరిశీలించారు. దుకాణాలలో అమ్ముతున్న ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు అమ్మకాల పై స్థానిక రైతులను, వినియోగదారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఏవో రమణ కుమార్ మాట్లాడుతూ మండలంలోని రబీ రైతులకు వేరుశెనగ విత్తన కాయలు ఎన్ని కావాలన్నా సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమం ద్వారా అవగాహన పొంది రైతులు పంట మార్పిడి, ఆరుతడి పంటలు, ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని సూచించారు. వారి వెంట గ్రామ వ్యవసాయ అధికారులు లు సురేష్, సుధాకర్, రెడ్డి శేఖర్, కావ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీచర్స్ పేరెంట్స్ మెగా పీటీఎం 3.0

**గాలివీడు, డిసెంబర్ 5(ప్రభాతవార్త):**



విద్యార్థుల అభ్యాసం, భవిష్యత్తు దృష్ట్యా ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా పీటీఎం 3.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌లో మండల విద్యాధికారి పిల్లి నాగరాజుతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాల తల్లిదండ్రుల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిభ కనబరచేందుకు తల్లిదండ్రుల మద్దతు, ఉపాధ్యాయుల నిబద్ధత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే పరిష్కారం: బీటెక్ రవి

**పులివెందుల డిసెంబర్ 5 ప్రభాత వార్త :**



ప్రజల చెంతకే సమస్యల పరిష్కారం అందించేలా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందుల నియోజకవర్గం నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను విన్నవిం చుకున్నారు. ప్రజల వినతు లను స్వీకరించిన బిటెక్ రవి వెంటనే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యం

**పీలేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండల కేంద్రంలో గండబోయినపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మేగా పేరెంట్-టీచర్ మీట్‌కు ప్రముఖ సాంఘిక సేవకుడు, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, కలికిరి ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థులను కంటిచూపు లాగా కాపాడాలి. చదువుతో పాటు క్రీడలు, నైపుణ్యాలు, సృజనాత్మకత, సమగ్రాభివృద్ధి ఎంతో ముఖ్యం. ప్రభుత్వ పాఠశాలలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి" అని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పర్యవేక్షణతో పాటు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. పదవ తరగతి తొలి స్థానం సాధించిన విద్యార్థికి రూ.5,116, రెండో స్థానం పొందిన వారికి రూ.3,000, మూడో స్థానం పొందిన వారికి రూ.2,000 నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రప్ప, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు డీలర్ సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, దొరబాబురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధనబోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

**కడప క్రైం, డిసెంబరు 5, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# శోభాయమానంగా ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అంబలం పూజ




**కడప, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

కడప కెఎస్ఆర్ఎం కాలేజ్ నందు గల ఇండోర్ స్టేడియంలో అంబళం పూజ గురువారం రాత్రి మార్గశిర పూర్ణిమ రోజు పెద్ద యెత్తున నిర్వహించారు. లోక కల్యాణార్థం, సమాజ శ్రేయస్సు కొరకు మానవాళికి మంగళ ప్రదం చేకూరాలని ఆకాంక్షిస్తూ కన్య స్వాముల యాత్ర శుభప్రదం కావాలనే సంకలపిస్తూ ఈ అంబాలం పూజ నిర్వహించాం అని కందుల విద్యా సంస్థల అధినేత మరియు వైస్ ఛైర్మన్ డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామీ వారి ఉత్సవ మూర్తికి అభిషేకం, పడి మెట్ల పూజ, అష్టోత్తర శతనామావళి, భజన కార్యక్రమాలు, నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములు ఎంతో నిష్ట తో చేస్తున్న పూజా, భజన, గ్రామోత్సవం, వారి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనిషి జీవితానికి శాంతి చేకూరుతుందని పండితులు తెలిపారు. పైడి కాల్వ చెన్న కేశవ స్వామి ఆలయ గురుదేవులు పరమ పూజ్యులు శ్రీ హరి నారాయణ స్వామీ మాట్లాడుతూ శబరిమల అయ్యప్ప స్వామి వారి పరిపూర్ణ కృప కటాక్షాల తో సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, లోక కల్యాణ్నార్థ, మన అందరి తరుపున కందుల చంద్ర ఓబుల్ రెడ్డి చేస్తున్న అంబ్నల పూజ కార్యక్రమం లో పాల్గొనడం మన అదృష్టం అని వేద మత్రొచ్చ్చారంతో ఆశీర్వదించారు. దాదాపు 1500 మంది స్వాములు పాల్గొని భజనలు, శరణు గోషలు తో ఇండోర్ స్టేడియం మొత్తం శోభాయమానంగా అలంకరించి పూజలు నిర్వహించారు. తదుపరి స్వామిలందరికీ భిక్ష ఏర్పాటు చేసి, వారి ఇంటికి వెళ్ళడానికి కాలేజ్ బస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ, కందుల విద్యా సంస్థల అధినేత మరియు వైస్ ఛైర్మన్ డాక్టర్ కందుల చంద్రఓబుల్‌రెడ్డి, ఛైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్, కాలేజ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం



**సంబేపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**

గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు శుక్రవారం సంబేపల్లి మండలం లోని శెట్టిపల్లి గ్రామం పెద్దబిడికి నందు రూ.32 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డిమాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వీధిలైట్లు ఇంటింటికి నీటి కుళాయిలు అందించి గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తామని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసంక్షేమం, అభివృద్ధి రెండు రెండు కల్లులా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నార. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ఆందోళన




**రాజంపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాజంపేట జిల్లా కేంద్రం చేయాలండి డిమాండ్ చేస్తూ శుక్రవారం ముస్లిం సోదరులు ఆందోళన బాట చేపట్టారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల్లో రాజంపేట జిల్లా కేంద్రం చేసేలా దువా చేశారు. అనంతరం పాత బస్టాండ్‌లో మానవహరంగా ఏర్పడ్డారు. రాజంపేటకు జిల్లా కేంద్రం అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని, ఈ సందర్భంగా ముస్లిం సోదరులు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రం చేసేంతవరకు ఆందోళన విరమించే సమస్యలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నేతలు అబూబకర్ , షామీర్ భాష ,కరీం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవికుమార్, టిడిపి నేతలు లక్ష్మీనారాయణ వెంకటేశ్వర నాయుడు, కూటమినేతలు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యనందించడమే లక్ష్యం

**రాజంపేట డిసెంబర్ 5 ప్రభాతవార్త**




విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. శుక్రవారం బాలికల హైస్కూల్లో పేటీఎం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులతో పాటూ తల్లిదండ్రులూ తమ బిడ్డలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య మంచి అనుబంధాలకు వేదిక మెగా పేటిఎం అన్నారు. రేపటితరం భవిష్యత్ కోసం విద్యపై ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యార్థులకు విలువతో కూడిన విద్యను అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్వో పీర్ మున్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో భాగంగా తనను గర్ల్స్ హైస్కూల్ కు అధికారిగా వేయడం తరచూ నేనిక్కడికొచ్చి పిల్లలను పరిశీలించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యారాలు జయలక్ష్మి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు లతా , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

**మదనపల్లె, డిసెంబర్ 5 ప్రభాతవార్త :**

పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల, వివేకానంద ఉన్నత పాఠశాల, జూనియర్ బాలికల కళాశాలల్లో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయసమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారాలోకేష్ విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తల్లికివందనం పేరుతో ప్రతి విద్యార్థికి ఏటా రూ.14వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇంటిలో ఎంతమంది పిల్లులు ఉంటే అంతమందికి తల్లికివందనంతో ఆర్థికసహాయం అందించి పిల్లల విద్యాభివృద్ధికి మంత్రి కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు నాణ్యమైన భోజనం ఒడ్డించడం జరుగుతోందన్నారు. అనంతరం రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ ఇసుకనూతనపల్లెలో మదనపల్లె జిల్లా ప్రకటనపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. చిప్పిలి సమీపంలో బండపైన కాలనీకి రూ.40లక్షలతో సిసిరోడ్డుకు భూమిపూజ చేశారు. ఉదయం స్వగృహం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



సిఎం చిత్రపటానికి పూలాభిషేకం చేస్తున్న దృశ్యం

## విజయవంతమైన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్



**బద్వేలు అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం చెన్నంపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు స్వాగతం పలికి సమావేశం నిర్వహించడం జరిగింది. అలాగే విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేసి వారి స్థాయి తెలపడం జరిగింది అనంతరం విద్యార్థులలో విద్యార్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే వారి ప్రతిభాపాటవ పరీక్షలు నిర్వహించారు .త్వరలో నూతన పాఠశాల భవన నిర్మాణం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీ వేణి సహ ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, బాలవెంకటేశ్వర్లు, శారదా దేవి, నాగ పార్వతి తదితరులు పాల్గొన్నారు



## జిల్లా కేంద్రంగా కోరుతూ ఎమ్మార్వోకు వినతి



**చిట్వేలి, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

అన్ని అర్హతలు ఉన్న రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని స్థానిక ముస్లిం సోదరులు శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ , సర్వేయర్ త్యాగరాజు కు వినతి పత్రం అందించారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు, రవాణా, రైల్వే, విమాన, విద్యా, నీటి వసతులు కలిగిన రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలన్నారు. గత ప్రభుత్వం కొందరికి లబ్ధి చేకూర్చే విధంగా రాయచోటిని జిల్లా కేంద్రం చేసిందని, మిగిలిన ప్రాంతాల వారికి ఇది తీరని అన్యాయమన్నారు. రాష్ట్రానికి అత్యధిక ఆదాయం చేకూరుస్తున్న ముగ్గురాయి, వాణిజ్య పంటలకు కేంద్రమైన రైల్వే కోడూరు అభివృద్ధిని మరిచారన్నారు. పార్లమెంటు స్థానం, ప్రభుత్వ కార్యాలయ సముదాయం అన్ని రకాల వస్తువులు కూడిన రాజంపేట అందరికీ ఆమోదయోగ్యమైన ప్రాంతమని కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ముస్లిం సోదరులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాడి ఇంతియాజ్, కరిముల్లా, రియాజ్, మత పెద్దలు యువత పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం..

**ముద్దనూరు, డిసెంబర్ 05 ప్రభాతవార్త:**

పట్టణ పరిధిలోని తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారి లోని గజ్జల రంగారెడ్డి మెమోరియల్ ప్రైవేట్ ఐటిఐ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని హోలీ స్టిక్ వైద్యశాల ఆధ్వర్యంలో గుండె వ్యాధి చికిత్సలు ఎముకలు కీళ్ల నొప్పులు అంటే ప్రధాన సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ చదవకాశాన్ని మండల ప్రజలు వినిగించుకోవాలని ఐటిఐ కళాశాల కరస్పాండెంట్ వెంకట భగవత్ రంగారెడ్డి కోరారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి



**ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 05, ప్రభాత వార్త**

స్థానిక 33వ వార్డులోని ఎస్విపి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ గాజుల శివ జ్యోతి పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉంటుందని వారి తల్లిదండ్రులకు వారి బిడ్డల పట్ల ఒక లక్ష్యం ఉంటుందని ఇద్దరి లక్ష్యాలు ఏమైనా కూడా సమాజం బాగుండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంలో అర్హత ఉన్న వారందరికీ తల్లి వందనం అందించడం జరిగిందన్నారు. శాసనసభ్యులు వరదరాజుల రెడ్డి విద్య పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారని కావున మీరు బాగా చదువుకోవాలని అప్పుడే చదువుకున్న పాఠశాలకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు గౌరవము గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి, తల్లిదండ్రులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**దువ్వూరు, డిసెంబర్ 05, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో శ్రీ నాగూర్ ఖాదర్ వల్లి స్వామి వారి ఉరుసు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ ఉరుసు ఉత్సవాలు 3రోజుల పాటు జరుగగా దర్గాను సందర్శించి చదివింపులు చేశారు. స్థానిక నాయకులతో కలిసి బండలాగుడు పోటీలను ప్రారంభించారు.

## దాసరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆనంద్ కుమార్

**గాలివీడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ బీసీ దాసరి సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్‌గా మారువేణి ఆనంద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ గొల్లపుడి బీసీ భవన్ లో అట్టహాసంగా జరిగిన దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవంలో గాలివీడుకు చెందిన బీసీ నేత ఆనంద్ కుమార్ టీడీపీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ప్రమాణ స్వీకారోత్సవం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ దాసరి కులస్తులు చాలా ప్రాంతాల్లో సంచార జీవనాన్ని గడుపుతూ నిరక్షరాస్యతతో వెనుకబాటుతనానికి గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో దాసరి కులస్తుల సంక్షేమం, వారి అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## స్మార్ట్ కిచెన్స్‌కి అనుసంధానంగా స్మార్ట్ ఫామ్స్



**తొండూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్‌కి నాణ్యమైన రసాయనాలు లేని పకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలను ఆకుకూరలను నిత్యం సరఫరా చేయడానికి కావలసిన సాధ్యాసాధ్యాలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు శుక్రవారం ఆయన తొండూరు మండలంలోని తొండూరు, బూచుపల్లి, బోడివారి పల్లె ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన న్యూట్రిషన్‌తో కూడిన ఆహారాన్ని అందించడానికి ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులను సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ కి అందిస్తామని రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు మొదలుపెట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి భరత్, ఎన్ఎఫ్ఐ సిబ్బంది ,రైతు శాస్త్రవేత్తలు, ఐ సి ఆర్ పి లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కోసం విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు




**పులివెందుల డిసెంబర్ 5 ప్రభాత వార్త :**

విద్యార్థుల భవిష్యత్ కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అని పులివెందుల నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని అద్దె భవనాలోని తొండూరు మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనబర్చాలి విద్యార్థులను బలవంతంగా చదువుపై రుద్దకుండా చదువుతో పాటు వారు ఏ రంగంపై ఆసక్తి ఉన్నారో వాటి వైపు అడుగులు వేసే విదంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. సీఎం చంద్రబాబు పులివెందులకు వచ్చే లోపే ముఖ్యమంత్రిని కలిసి పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరతానని తొండూరులో కొత్తగా నిర్మిస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను త్వరలోనే నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారిని హరిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్-టీచర్స్ మీట్ 3.0



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

పీలేరు జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్-టీచర్ మీట్ 3.0 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై తల్లిదండ్రులు-గురువుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. సమావేశంలో విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో వివిధ పరీక్షల్లో సాధించిన మెరుగైన ప్రగతి పత్రాలను గురువులు తల్లిదండ్రుల చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థుల ప్రతిభను, కృషిని అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ ఫక్రున్నీషా మాట్లాడుతూ "ప్రతి పిల్లాడు తన తల్లిదండ్రులకు, సమాజానికి ఒక ఆశాకిరణం. విద్యనే వారి భవిష్యత్తుకు మహత్తరమైన అస్త్రం. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే వారు ఉన్నతస్థాయికి చేరడం ఖాయం" అని పేర్కొన్నారు. తదుపరి కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్‌పర్సన్ విజయకుమారి, వైస్ చైర్ పర్సన్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించే విలువలను ఆచరిస్తూ చదువులో రాణించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడేందుకు దాతలు రవి, లావణ్య ముందుకు వచ్చి సహాయాన్ని ప్రకటించారు. వారి సేవాభావాన్ని సభలో ప్రతీ ఒక్కరూ అభినందించారు. ఈ వేడుకలో పాఠశాల బోధన మరియు బోధేతర సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంత్రి చొరవతో విద్య వ్యవస్థలో నుతన వరవడి

**కాశినాయన డిసెంబర్ 05 ప్రభాతవార్త:**

కాశి నాయన మండలం నరసాపురం లోని ఉర్దూ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి, ఎం.ఈ. ఓ1 షఫీ, ఎం. ఈ. ఓ 2 షఫీ హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మూడవసారి పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థుల సత్తా సామర్థ్యాన్ని తల్లిదండ్రులకు వివరించడం కోసం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడన్నారు.



## మతం మానవత్వాన్ని బోధిస్తుంది : మంత్రి



**రాయచోటి డిసెంబర్ 5 ప్రభాతవార్త**

భిన్నత్వంలో ఏకత్వం దేశ ప్రగతికి సోపానమని, ఐకమత్యమే మహాబలం, హిందూ ముస్లిం ఐక్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో ఆనమయ్య జిల్లా, రాయచోటికి చెందిన మైనార్టీ సోదరుల అధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మణికంఠ గిరి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద మాల ధారణ ధరించిన 700మంది అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వారికి స్వామి వారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో గురుస్వాములు బసిరెడ్డి, సురేష్, జయశంకర స్వాములను దుశ్శాలువతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ కఠినమైన, దీక్ష నియమములతో అయ్యప్ప స్వామి మాలధారణ ధరించడం చాలా అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు కూడా కుల, మతాలకతీతంగా సోదరుల వలె కలిసి మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు మైనార్టీ సోదరులు అన్వర్, గోల్డ్ ఖాదర్ బాషా, మహమ్మద్ బేగ్, అబ్దుల్ రహిమాన్, చింది మహబూబ్ బాష, అమానుల్లా, చికెన్ ఎజాస్, స్టోర్ ఎజాస్, సుభాహన్, జలాల్, నిజాం, తంజీర్, నిసార్, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు తదితరులు హాజరయ్యారు.

## పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశం



**చిన్నమండెం డిశంబర్ 05 ప్రభాతవార్త:**

మండలంలోని మల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు అతిథులుగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3 నిర్వహిస్తున్నదన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ప్రభుత్వం బాటలు వేస్తున్నదని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పోషక ఆహారంను అందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో మరిన్నీ సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. తమ పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసు కొనేందుకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు.

## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత



**బద్వేలు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యానికి భద్రత అని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్3 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో భాగంగా మొదటి రోజు శుక్రవారం బద్వేలు పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వివిధ రకాల వ్యాధుల భారీ నుండి ఆరోగ్యానికి భద్రత ఉంటుందని చెప్పారు. అలాగే మునిసిపల్ కమీషనర్ వి.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుగంగ కాలనీ ప్రాంతంలో శుభ్ర పరిచినందుకు శ్రీ బిజివేముల వీరారెడ్డి కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, మరియు వాలంటీర్ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు చేసి విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా వుండాలని చెప్పారు. తదుపరి ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇ. మహేష్ మాట్లాడుతూ సమాజంలో కీలక పాత్ర పోషించే విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సామాజిక బాధ్యతని నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ మహేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా పీటీఎమ్ ..... సూపర్ హిట్




**పులివెందుల, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

కుటుంబ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పిటిఎం 3 సూపర్ హిట్‌గా నిలిచింది. వివిధ విద్యాసంస్థల్లో ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు కళాశాలల యందు మెగా పేటీఎం కార్యక్రమంను శుక్రవారం ఆయా పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిదండ్రుల సమ్మేళన కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలను గురువారంలోపే అందజేశారు. పాఠశాల ప్రాంగణమంతా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు ఉద్దేశించి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మాట్లాడుతూ తల్లిదండ్రుల సమ్మేళన కార్యక్రమం ద్వారా విద్యార్థుల యొక్క పురోగతిని గురించి ఉపాధ్యాయులను ప్రశ్నించేందుకు మరియు తమ విద్యార్థుల భవిష్యత్తును ఏ విధంగా ముందుకు తీసుకెళ్లడానికి ఎటువంటి ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు విద్యను ఆర్జించాలో తెలుసుకోవడానికి ఒక వేదిక అన్నారు. పట్టణంలోని నగిరిగుట్ట చెందిన శ్రీ అరబిందో హైస్కూల్ నందు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, సానిటరీ అధికారి వెంకటకృష్ణార్జునరెడ్డి పాల్గొని విద్యార్థులు తల్లిదండ్రులకు విద్యార్థులకు పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం

**నిమ్మనపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**

నిమ్మనపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నేడు సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన కార్యక్రమం చేపట్టి.. హాజరైన స్థానికులు ప్రజా ప్రతినిధులలకు క్లుప్తంగా చట్టం గురించి అనుమానాలు నివృత్తి చేయడమైనది, కార్యక్రమంలో లీశిదీవీ ఫక్రుద్దీన్ సాహెబ్, Dy MPDO బాలరాజు, తివీ రమేష్ బాబు, Dy MPDO (gsws )లక్ష్మిపతి స్థానికులు పాల్గొన్నారు.